శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ వైభోగం



**బుచ్చి మార్చి 24 ప్రభాతవార్త :** ముత్యాల తలంబ్రాలు..... మంగళవాయిద్యాలు..... వేదమంత్రోచ్ఛరణ మద్య శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రుక్మిణి సత్యభామా సమేతుడైన శ్రీవేణుగోపాలస్వామి వారు వధువరులుగా కళ్యాణ వేదికపైన ఉండగా అర్చకులు అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. ఉభయకర్తలుగా పెనాక సుందరరామిరెడ్డి కుమారులు, పెనాక భాస్కర్‌రెడ్డి, పెనాక సుధాకర్‌రెడ్డి, పెనాక ప్రభాకర్‌రెడ్డి పెనాక శ్రీనివాసులురెడ్డి, పెనాక బలరామిరెడ్డి వ్యవహారించారు .కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. రాత్రికి గజవాహనోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు గజవాహనోత్సవంలో స్వామి వారిని దర్శించుకొని తరించారు.

## వేమిరెడ్డి దంపతులకు జొన్నవాడ నాయకుల ఘనస్వాగతం

### కామాక్షితాయి సన్నిధిలో పూజలు



**బుచ్చి మార్చి 24 ప్రభాతవార్త :** టిడిపి పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికారప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదివారం జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, జొన్నవాడ నాయకులు ఉమయ్యస్వామి, వెంకటరత్నం, శ్రీదర్‌స్వామి ,సుధాకర్, కె. పెంచలయ్య, జి నరసింహం, ఎం రాజేష్, ఎస్ ప్రసాద్, కె. సుబ్బారావు, కె. ప్రసాద్ వారిని గజమాలలు వేసి ఘనంగా స్వాగతించారు. అలాగే జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు కూడా గజమాలలతో ఘనంగా స్వాగతించారు. వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. తమకు విజయం చేకూర్చమని అమ్మవారిని ప్రార్ధించినట్లు ఆమె తెలిపారు. అనంతరం పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలందరు ఈ 5 సంవత్సరాల నానా అవస్దలు పడ్డారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడ్ని, ఎంపిగా వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, తిరువాయిపాటి నందకుమార్, కోవూరు మండలనాయకులు మల్లారెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బిసి నాయకులు బత్తల హరికృష్ణా, వింజంరామనాయుడు, కోవూరు నియోజకవర్గం మహిళా అద్యక్షురాలు జూగుంట స్నేహలత, జూగుంట పురుషోత్తమ్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తాళ్ల నరసింహస్వామి, బిసి నాయకులు బండ్ల కొండయ్య, నెల్లూరు దయాకర్‌రెడ్డి, రాజేష్ ,ఇమ్మడి శెట్టి గోవిందయ్య, వింజం మహేష్‌నాయుడు, జనసేన నాయకులు బి. మురళీకృష్ణా, మాదవ్, పలువురు టిడిపినాయకులు, జనసేన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన జగన్



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి యువతని మోసం చేశాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆరోపించాడు. ఆదివారం నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో 13వ డివిజనుకి చెందిన డేవిడ్ ఆయన అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణ సమక్షంలో టీడీపీలో చేరాడు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీలో రోజు ఏ ఒక డివిజను నుంచి పార్టీలో చేరుతున్నారని, అందుకు కారణం రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచకపాలనను అంతమొందించాలన్న ఉద్ధేశంతోనే యువత పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనతో ఒక్క పరిశ్రమ కూడా రాకపోవడంతో యువత ఉద్యోగాలు లేక, ఇతర రాష్ట్రాలకు తరలిపోయారన్నారు. కూలీలకు పూర్తిగా పనిలేకపోవడం వారు సైతం బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు పనులు కోసం వలసలు పోయారన్నారు. ఇలాగే మరో ఐదేళ్లు జరిగితే మరలా నక్సలిజం వస్తుందన్నాడు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలని రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపీగా మమ్మల్నిద్దరినీ గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, రూప్‌కుమార్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మార్చి23, ప్రభాతవార్త :** ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగంచుకోవడమే ప్రధాన లక్ష్యమని జిల్లాలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యు కేషన్‌మరియు ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కమిటీ విస్త్రతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపడతోం ది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో గతానికంటే ఓటింగ్‌శాతాన్ని పెంచడం, ఓటర్లం దరూ ఎటు వంటి ప్రలోభాలకు లోను కాకుండా, స్వచ్ఛందంగా ఓటుహక్కును వినియోగించుకునేలా వారిలో చైతన్యం నింపడమే లక్ష్యంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ పర్యవేక్షణలో స్వీప్ బృందా లు ఓటరుఅవగాహన కార్యక్రమాలను విస్త్రతంగా చేపడుతున్నాయి. జిల్లా కలెక్టర్‌చైర్మన్‌గా, ,పిడిడిఆర్డిఏ సాం బశివారెడ్డి కన్వీనర్‌గా, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి నోడల్ అధికారిగా, వివిధ శాఖల అధికారులు మెంబర్లుగా జిల్లాలో ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్వీప్ నోడల్ అధికారిగా ఎంఈఓ, డిఈ ఇద్దరు ఏపీఎంలు, 8మంది నోడల్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశా రు. వీరికి ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు పూర్తిచేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్స్, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్‌లెవల్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి యూత్ ఓటర్లు, సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛం దంగా నిర్వహకులను భాగస్వామ్యం చేస్తూ ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్‌గా నమోదు చేయడమే ఈ క్లబ్ ప్రధాన ఉద్దేశం. జిల్లాలో 2282ఈఎల్‌సీలు, 4790బూత్‌లెవల్ క్లబ్బులను, 532క్యాంపస్ అంబాసిడర్లను నియమించారు. పోలింగ్ తేది మే 13 తప్పకుండా గుర్తుంచుకోవాలని, మన అభ్యర్ధి గురించి తెలుసుకోవాలని పోస్టులు తరుచూ పెడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం. జిల్లాలో 2019సార్వత్రిక ఎన్నికల్లో 79.77శాతం పోలింగ్ నమోదయిందని, ఈ పోలింగ్ శాతాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్త్రతంగా చేపడుతున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఓటింగ్ శాతం పెరిగేలా, ఆ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. దూరప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తున్నాం....డిఆర్‌డిఏపిడి సాంబశివారెడ్డిఓటింగ్ శాతం పెంచేందుకు 100శాతం ఓటరు స్లిప్పులను డోర్ టు డోర్ అందించేలా చర్యలు చేపడుతున్నట్లు డిఆర్‌డిఏపిడి సాంబశివారెడ్డి చెప్పారు. ఓటర్లకు వందనం పేరుతో ఉద్యోగరిత్యా దూర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లకు కూడా ఫోన్ చేసిమీ ఓటు వారి పోలింగ్ కేంద్రాల్లో ఉంది తెలియజేసేలా సమాచారం అందించి, ఓటుహక్కుతప్పకుండా వినియోగించుకోవాలని కోరనున్నట్లు చెప్పారు. జనసంచారం ప్రదేశాల్లో కియోస్కోలను ఏర్పాటు చేసి ఏపి కార్డు నెంబర్ అధారంగా తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకునే సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. బైకుర్యాలీలు, పోస్టర్లు, క్యాంపెయిన్, మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కుపై విస్త్రతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరంలో ఎంజీ మలోల సెల్ఫీ బూత్ కూడాఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. క్లాప్ వాహనాలు, రేషన్ బియ్యం పంపిణీ, వాహనాల ద్వారా ఆడియో క్లిప్పులను ప్రసారం చేస్తూ పోలింగ్ తేదీ, ఓటు ప్రధాన్యత, వినియోగించుకోవాలసిన అవశ్యకతపై మరింత అవగాహన కల్పిస్తున్నస్తున్న పీడీ వివరించారు.

## ముమ్మర వాహన తనీఖీలు



**వరికుంటపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** ఎన్నికల నేపధ్యంలో కోడ్ అమలులో ఉన్నందున ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా అధికారులు, పోలీసులు ముమ్మ రంగా వాహనాల తనీఖీలు చేపట్టారు. ఆదివారం డిప్యూటి తహశీల్దార్ చెంచయ్య ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనీఖీ లు చేపట్టారు. ప్రతి వాహనాన్ని పరిశీలించి ,ఆ వాహనం యొక్క నెంబర్ ను రిజిష్టర్ లో నమోదు చేసుకుంటున్నారు. అలాగే కెమెరాలో బందించడం విశేషం. ఇలా ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం తో ఎన్నికల సమరం కు సమయం ఆసన్నమైనదనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమములో పోలీసు సిబ్బంది రమణయ్య, సూర్య తదితరులు పాల్గొన్నారు..

# సంధ్య ఆక్వా కంపెనీ చంద్రబాబు సామాజిక వర్గానిదే

### విశాఖ డ్రగ్స్ కేసుపై విజయసాయిరెడ్డి వ్యాఖ్య



**నెల్లూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త:** విశాఖ పోర్ట్ కు మాదకద్రవ్యాలు కలిగిన కంటైనర్ వస్తే. దానిని వైసీపీకి ఆపాదిస్తూ చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం సరికాదని నెల్లూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్ధి విజయిసాయి రెడ్డి అన్నారు. సదరు సంధ్య ఆక్వా కంపెనీ చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారిదేనని వారికి టిడిపి నేతలతో మంచి సంబం ధాలు ఉన్నాయన్నారు. మాదకద్రవ్యాల దిగుమతిపై సిబిఐ విచారణ జరుగుతోందని త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు .నెల్లూరులో జరిగిన మీడియా సమావేశంలో విజయసాయి రెడ్డి ప్రతిపక్ష టీడీపీతో పాటు జనసేన పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన నేతను అభినందిస్తూ తాను ట్వీట్ పెట్టడంతో ఈ వ్యవహారాన్ని తనపై రుద్దుతూ చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నార న్నారు. బ్రెజిల్ తో భారత్ కు సత్సంబంధాలు ఉన్నాయని. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మద్దతు ఇస్తున్నది చవంరదబాబేనని గుర్తు చేశారు. ఊసరవెల్లి స్వభావం కలిగిన చంద్రబాబు అవసరమైతే పొత్తు లేకుంటే విమర్శలు చేయడం పరిపాటి అన్నారు. 1999లో హైదరబాద్ లో దొంగ నోట్ల వ్యవహారంలో రామకృష్ణ గౌడ్ అనే వ్యక్తి పేరు బయటకు వచ్చిందని ఆయన చంద్రబాబుతో ఉన్న ఫోటోను నాడు పత్రికలు ప్రచురించాయని గుర్త చేశారు. తనతో ఎందరో ఫోటోలు దిగుతారని దొంగ నోట్ల వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని నాడు చంద్రబాబు అనలేదా అని గుర్తు చేశారు. అదే విషయం మి గిలి న వారికీ వర్తిస్తుం దన్నారు .బ్రెజిల్ రాయబారిగా సురేష్ కె. రెడ్డి ఉన్నందుకే ఆయన సామాజిక వర్గం చూసి డ్రగ్స్ వ్యవహారాన్ని వైసీపీకి అపాది స్తున్నారన్నారు. ఇవ్వనీ నిరాధారమైన ఆరోపణలేనని కొట్టి పారేశారు. ఇక చట్ట సభల్లో అడుగు పెట్టడానికే ఆ పార్టీ టిడిపి. బిజెపిలతో పొత్తు పెట్టుకుందన్నారు .ఏదిఏమైనా రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీనితిరిగి ఆదరించడం ఖాయమన్నారు.

# కనుల పండువగా శ్రీప్రసన్నుడి కళ్యాణం





**బిట్రగుంట, మార్చ్24, ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాలలో భాగంగ ఆదవరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి కళ్యా ణం కనులపండువగా ఆదివారం జరిగింది. లక్షలమంది భక్తుల సమక్షంలో జయ, జయద్వానా లతో కనులారా కళ్యాణ మహోత్సవం భక్తులను తన్మయత్నంలో ముంచింది. వేదమంత్రోత్స రణలమద్య అభిజిత్ ముహూర్తాన ఈకళ్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. కళ్యాణ వేదికపై గజవాహనంపై గ్రామోత్సవంలో ఊరేగింపుగవచ్చిన శ్రీప్రసన్న వేంకటేశ్వరుడు శ్రీదేవి, భూదేవిల మద్య ఆశీనులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కావలి ఆర్‌డిఒ శీనానాయక్ శ్రీస్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈఏడాది శ్రీప్రసన్నుడి కళ్యాణ ఉత్సవానికి పెద్ద ఉత్సవర్లకు ఉభయకర్తలగ వింజం కొండపనాయుడు మనుమరాలు వింజం వెంకటసుబ్బమ్మ వారసులైన కొల్లపనేని వెంకటేశ్వర్లు ధనలక్ష్మి దంపతులు ఒట్టిగుంట శ్రీనివాసులు రాములమ్మదం పతులు వ్యవహరించగ చిన్న ఉత్సవర్లకు ఉభయకర్తలుగ రాజ్యసభసభ్యులు డాక్టర్ బీదా మస్తాన్‌రావు మంజుల దంపతులు వ్యవహరించారువైకానస సాంప్రదాయం ప్రకారం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవం జరుగు తున్నంతసేపు భక్తులు కళ్యాణ వేదికపై ఆశీనులైనశ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామిని వైకుంతంలో దర్శించినంత దివ్య అనుభూతిని పొందారు .కళ్యాణోత్సవంలో దేవాదయశాఖఅసి సెంట్ కమీషనర్ ఎ శ్రీనివాసరావు, ధర్మకర్త లిమండలి చైర్మన్ శ్రీరామ్‌మాల్యాద్రి, కార్యనిర్వహ ణాదికారి అరవ రాధాకృష్ణ, కావలి మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం దంపతులతోపాటు పలువురు విఐపిలు పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి ఎలాంటి ఆటంకాలు లేకుండ కావలి డిఎస్‌పి వెంకటరమణ ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కళ్యాణోత్సవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామినికొండదిగువన వున్న రథోత్సవంలో ఆశీనులు చేసి రథోత్సవం కొండబిట్రగుంట, పాతబిట్రగుంట పురవీధుల్లో నిర్వహించారు. గత ఏడాది రథోత్సవ సందర్భంగ ఏర్పడ్డ అపస్పతులు దొర్లకుండ అనుభవజ్ఞులైన నిపుణులతో రదోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి, అమ్మవార్లకుచక్రస్నానం అల కలతోపు అశ్వ వాహన ఉత్సవం, ద్వజ అవరోహణ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగ నిర్వహించారు. కళ్యాణోత్సవ సందర్భంగవిచ్చేసిన అక్షలాదిమంది భక్తులకు పలు స్వశ్చందసంస్థలు త్రాగునీరు, మజ్జిగ వంటివి భక్తులు సేదతీరేందుకు అందజేశారు. పలు సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్రాలలో భోజన వసతి కల్పించారు. శ్రీస్వామివారి కళ్యాణం తోపాటు పలు నూతన దంపతులు దేవస్దాన ప్రాంగణంలో సామూహిక వివాహాలు చేసుకున్నారు. నేటితో ముగియనున్న కొండబిట్రగుంట బ్రహ్మోత్స వాలు. బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోతవాలు ఏడవరోజైన సోమవారం శ్రీవారి పుష్ప కయాగం, ఏకాంతసేవతో ముగియనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాదికారి అరవ రాధాకృష్ణ తెలిపారు.

# మర్రిపాడుకు మహర్ధశ



**మర్రిపాడు, మార్చి24, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం కంపసముద్రంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపాడు మండలంలోని మేకపాటి కుటుంబం మారుమూల గ్రామాలకు సైతం తారురోడ్లు నిర్మించారన్నారు. విద్యాపరంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా గ్రామాల్లో ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయించి విద్యావ్యవస్థకు పెద్ద పీటవేయించామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సారధ్యంలో సోమశిల హైలెవల్ కెనాల్‌కు రూపకల్పన చేశాం న్నారు. ఫేస్-1, ఫేస్-2 కింద మర్రిపాడు మండలంలో పనుల వేగవంతానికి తన కలల సాకారం మేరకు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డివిశేషంగా కృషి చేశారన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గౌతంరెడ్డి వారసునిగా ప్రజల ఆశయాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. వీలైనంత త్వరలో సోమశిల జలాలు మర్రిపాడు మండలానికి వస్తాయని దీంతో మెట్ట భూములన్నీ బంగారుపంటలు పండుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో వైఎస్ఆర్‌సిపి లోని గ్రామస్థాయి నాయకులందరూ వర్గ విభేదాలను పక్కనపెట్టి రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు శాసనసభ్యులుగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరుపార్లమెంట్ సభ్యునిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని రెండవదపా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించేలా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, బూదవాడ సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మాజీ అధ్ యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర వైసిపి సేవా దళ్ కార్యదర్శి కృష్ణప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డికి ఘనస్వాగతం పలికిన ఆర్యవైశ్యులు



**కందుకూరు, మార్చి24, ప్రభాతవార్త :** వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశంపార్టీ గెలుపు తధ్యమని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కందుకూరులోని కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్త్రతస్థాయి సమావేశం నిర్వహించారు. అంతకుమునుపు పట్టణంలోని ఆర్యవైశ్యపెద్దలతో సమావేశమైయ్యారు. అనంతరం పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కళ్యాణమండపంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులతో మాట్లాడురు, ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు నేతలతో మంతనాలు సాగించారు. ఆర్యవైశ్యులు మద్దతు తెలుగుదేశం పార్టీకి కావాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో విస్త్రతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలో వివిధమండలస్థాయి నేతలు, కార్యకర్తలు, వార్డుల్లో నుండి వచ్చిన వివిధ అభ్యర్ధులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కందుకూరులో టిడిపి గెలవలేక పోయిం దన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి నుండి బ యటపడి అందరినీ కలుపుకునుపోతే త ెలుగుదేశంపార్టీ విజయం తధ్యమని ఆశా భావం వ్యక్తం చేశారు. కందుకూరులో రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే టిడిపిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా టిడిపి అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా ఇప్పుడు రాజకీయ పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు. నేడు టిడిపిని గెలిపించడానికి కందుకూరు ప్రజానీకం కంకణం కట్టుకుని ఉన్నారన్నారు. కందుకూరు పట్టణంలో టిడిపి గెలిస్తే పట్టణాన్ని సుందరవదనంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందన్నారు. మౌళిక సదుపాయాలు కల్పించడంతోపాటు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

# కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయేదే అధికారం



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయేలు అధికారం చేపట్టనున్నాయని రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపాడు. ఆదివారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న ఎంవిఎస్ కళ్యాణమండపంలో బీజేపీ బూత్ స్థాయి కమిటీ కార్యకర్తల సమావేశంలో వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడులు ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. బీజేపీ, టీడీపీలు అధికారంలో ఉండడంతో రాష్ట్రం దినదినాభివృద్ధికి ఎలాంటి డోకా ఉండదన్నారు. కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నాడు. అనంతరం బీజేపీ పొత్తు ధర్మాలని పాటిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర సెల్ ప్రభావి పుట్టేటి సురేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే రాజేశ్వరి, గుండపల్లి భరత్‌కుమార్‌యాదవ్, మండల ఈశ్వరయ్య, యర్రబోలు రాజేష్, జి విజయ్‌కుమార్, తదితరులూ పాల్గొన్నారు.

## సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం



**కావలి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త** :కావలి పట్టణ నివాసులు కెవియల్‌యన్ మూర్తి, వై కుసుమాంబ దంపతుల మనవడు కౌస్తుభ ప్రణీత్ విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ కావలి సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఆదివారం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవియల్‌యన్ మూర్తి మాట్లాడారు. తన మనవడు కౌస్తుభ ప్రణీత్ విద్యలో మరింత ఉన్నతస్థాయికి చేరుకునేందుకు భగవంతుడు ఆయురారోగ్యాలను, జ్ఞానాన్ని ప్రసాదించాలనే ఉద్దేశంతో అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. అనంతరం సంయుక్త సేవా సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. సంస్థ సభ్యులు షేక్ ఖాదర్‌బాష మాట్లాడారు. కెవియల్‌యన్ మూర్తి మనవడి విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ పేద పిల్లలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కౌస్తుభ ప్రణీత్ విద్యలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు భగవంతుడు జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యం అజిత్‌బాబు, యం చంద్రశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొని అన్నదానం నిర్వహించారు.

## గిరిజనులకు క్యారేజి బాక్సులతో పాటు భోజనం వితరణ చేసిన హ్యాపీ సేవాసంస్థ



**కావలి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త** : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం బుడమగుంట గిరిజన కాలనీలోని రెండు వందల మంది గిరిజనులకు ఆదివారం రెండు అరల స్టీల్ క్యారేజ్ బాక్సులతో పాటు భోజనం వితరణ చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష మాట్లాడారు. నా చిన్ననాటి స్నేహితుడైన తటవర్తి హజరత్ మరియు దొరబాబుల సహకారంతో వారి తల్లి తటవర్తి హజరత్తమ్మ జ్ఞాపకార్థం నిరుపేదలైన గిరిజనులకు స్టీల్ క్యారేజ్ బాక్సులతో పాటు భోజనవసతి కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ నిరుపేదలకు చేతనైన సహాయం అందించాలని కోరారు. హజరత్తమ్మ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తటవర్తి హజరత్, దొరబాబు, మరియు వారి స్నేహితులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు




**సీతారామపురం మార్చి 24 ప్రభాతవార్త** : టిడిపినాయకులు చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం పోలంగారిపల్లి గ్రామం నుండి సిద్దేశ్వరం వెళ్లే మార్గం వద్ద చలివేంద్రాన్ని మండల టిడిపినాయకులు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎండలు ఎక్కువ అవుతున్న తరుణంలో ప్రజలు దాహార్తిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని,సిద్దేశ్వరం మార్గంలో నిత్యం వందలాది మంది ప్రయాణికులు వస్తుంటారని అటువంటి వారికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం పోలంగారిపల్లి గ్రామంలో కోనేటి వెంకటయ్య లక్ష్మమ్మ కుమారుడు కోనేటి తిరపతికి పెళ్లి కానుకను చింతల శ్రీను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపినాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,వెంగళశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం, చెన్న కేశవులు,నేలటూరు జాషువా, ఇజ్రాయిల్, రమణారెడ్డి, తురకా వెంకటేశ్వర్లు,సుమన్, రాజేష్,రఘు, కిరణ్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు అండగా లీగల్‌సెల్ ఉంటుంది



**సీతారామపురం మార్చి 24 ప్రభాతవార్త** : టిడిపి కార్యకర్తలకు ,నాయకులకు పార్టీలీగల్‌సెల్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఉదయగిరి నియోజవకర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు రామారావు తెలిపారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన టిడిపి నాయకులతో సమావేశమై మాట్లాడుతు టిడిపినాయకులకు, కార్యకర్తలకు వైసిపి ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది కలిగించినా పరిష్కరించడానికి తెలుగుదేశం పార్టీలీగల్ సెల్ కమీటి సిద్దంగా ఉందని అన్నారు. సీతారామపురంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని నాయకులు, కార్యకర్తలు,సమిష్టి కృషితో పనిచేస్తే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మంచి మెజార్టీ వస్తుందని అన్నారు.టిడిపి క్యాడర్ మొత్తం ఐకమత్యంగా పనిచేసి తెలుగుదేశం పార్టీకి సీతారామపురం మండలంలో విశేష ఫలితాలు తీసుకొని రావాలని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి మండలనాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్,షేక్ బాబు, రఘు, బండిరవి, తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన



**వింజమూరు,మార్చి24,ప్రభాతవార్త** : క్షయవ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విశ్రాంతి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైద్య శాలలో ఆయన మాట్లాడుతూ నేడు అందరూ చేయి చేయి కలిపి క్షయవ్యాధిని నిర్మూలించాలన్నారు. పౌష్టికాహార లోపం, షుగర్ వలన , ఆల్కహాల్ తీసుకోవడం వలన , హెచ్ఐవి , ఎయిడ్స్ సంక్రమించినందువలన ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి ఊపిరితిత్తులకే కాకుండా మెదడు, పొట్ట , గర్భసంచి , మూత్రాశయం , కిడ్నీ, ఎముకలు , వెన్నుపూస తదితరాలకు కూడా టిబి సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన ప్రతి బిడ్డకు బిసిజి ఇంజక్షన్ వేయించాలన్నారు. వ్యాధి గ్రస్తులు తగ్గినా , తుమ్మినా తుంపర్ల ద్వారా ఈ వ్యాధి సోకుతుందన్నారు. వారం రోజుల వరకు ఎడతెరిపి లేని దగ్గు, జ్వరం , గల్లలో రక్తం , సాయంత్రం వేళ జ్వరం, ఆకలి లేకపోవడం , బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కలిగి ఉంటారన్నారు. అనంతరం కొందరికి వైద్యపరిక్షలు నిర్వహించి వ్యాధి లక్షణాలు కనిపించిన వారికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గల్ల పరిక్ష చేయించాలని, వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వమే ఉచితంగా మందులు , రవాణా ఖర్చులు అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, నిర్మల, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నకాంటీన్‌ను మూసివేత

**వింజమూరు, మార్చి24,ప్రభాతవార్త** : వింజమూరు వై ఆర్ జూనియర్ కళాశాల సమీపంలో మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న కాంటీన్‌ను ఎన్నికల కోడ్ ఉన్నందున కాంటీన్ ను మూసివేస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు వింజమూరులో అన్న కాంటీన్ ద్వారా కొన్ని నెలలుగా సుమారు లక్షమందికి పైగా అన్నకాంటీన్ ద్వారా భోజన సదుపాయాన్ని పొందారన్నారు. రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో మన ఫౌండేషన్ సేవలు విస్తృతంగా అందజేస్తారన్నారు.

## ముగిసిన ఎన్ ఎస్ ఎస్ క్యాంపు




**బిట్రగుంట,మార్చ్24 , ప్రభా త వార్త:** బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజ నీరిం గ్ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగ గౌరవరం గ్రామంలో జరుగుతున్న ఎస్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు ఆది వారం ముగి సినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ముగింపు రోజున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈకార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్తులు పాల్గొన్నారు.

## 'ఆనం' గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మర్రిపాడు, మార్చి24,ప్రభాతవార్త** : రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా పనిచేస్తున్న మాజీ మంత్రి ,వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు కోరారు. మండల కేంద్రమైన మర్రిపాడులో ఆదివారం బాబు షూరిటీ-భవిష్యత్‌గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనం రామనారాయణరెడ్డిని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు కృషి చేయాలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంపై తెలుగుదేశం శ్రేణుల్లో అవగాహన కల్పించాలన్నారు. మేకపాటి సొంత మండలమనే కానీ మేకపాటి కుటుంబం మండలంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 50రోజులు కష్టపడితే వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించవచ్చన్నారు. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ళలో వైసిపి అరాచకాలను ఈఎన్నికల్లో ఓటుతో ప్రజలు బుద్ది చెప్పే సమయం ఆసన్నమైందని జనార్ధన్‌నాయుడు పేర్కొన్నారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గాలిబోయిన లక్ష్మీనరసయ్య యాదవ్, సీనియర్ నాయకులు విజయ డైరీ డైరెక్టర్ తలచీరు సుబ్బరాయుడు, మండల టిడిపి మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణ, మండల టిడిపి నాయకులు వెలగాల వెంకటేశ్వర్లు, పి.మధుసూధన్‌రెడ్డి, కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను చంపి డోర్ డెలివరి ఇచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**బిట్రగుంట,మార్చ్24,ప్రభాతవార్త:** దళితులను చంపి డోర్ డెలివరి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి డిమాండ్‌చేశారు.మండల కేంద్రమైన బోగోలులోని అంబేత్కర్ విగ్రహం ఎదుట ఆదివారం దళితులపై వైసిపి ప్రభుత్వంచేస్తున్న అరాచకాలపై దర్నా నిర్వహించి అంబేత్కర్‌కు వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత 607మందిదళితులను చంపి డోర్ డెలివరి చేశారని విమర్శించారు.జగనన్న ప్రభుత్వంలో దళితులకు భూపంపిణీ చేపట్టలేదన్నారు.దళితుల పేరుతోఉన్న భూములకు రక్షణ కరువైందన్నారు.అక్రమంగ ఎలాంటి అనుమతులు లేకుండ గ్రావెల్ తరలిస్తున్న రెవెన్యు,పోలీసు అధికారులు చోద్యంచూస్తున్నారని విమర్శించారు.ఈకార్యక్రమంలో ఆత్మకూరు తేజ,సాదు ప్రసాద్,దుగ్గిరాల తిరువళ్లూరు,ఆత్మకూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు జగనన్న ఆత్మీయ బంధువులు



**కందుకూరు,మార్చి24,ప్రభాతవార్త** : కందుకూరు నియోజకవర్గం వైయస్సార్‌సిపి అభ్యర్థి బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను పట్టణంలోని సచివాలయం 9లో చేరిన యర్రగుంటపాలెం,పోతురాజుమెట్ట ముస్లిం సోదర,సోదరీమణులు అంతా కలిసి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన తండ్రి కొడుకులు వైయస్ రాజశేఖర్‌రెడ్డి,వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని అన్నారు.ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలకు పరిపాలనలో ప్రతినిధ్యం కల్పించిన ఘనత వారిదే అని అన్నారు.మైనార్టీలకు విద్యా,ఉద్యోగాల రిజర్వేషన్లు కల్పించి అమలు చేసిన వారు,ప్రతి పథకంలో ముస్లిం మహిళలకు పెద్దపీట వేశారు,.ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి సొంతింటి కల సాకారం చేసారన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదర,సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పట్టణ అధ్యక్షుడుషేక్.రఫీ,మాజీ కౌన్సిలర్ షేక్.కరిమూన్ తదితరులు పాల్గొన్నారు

## ఉచ్చ నీచాలు మరిచి ప్రతిపక్షాలపై దాడులు



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** : ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు ఉచ్చ నీచాలు మరచి ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల మీద సోషల్‌మీడియాలో దాడులు చేస్తూ, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులతో కొన్ని యూట్యూబ్ ఛానళ్ళని కొనేసి, వాటి ద్వారా ప్రతిపక్షాలపై వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నాడని ఆయన ఆరోపించాడు. అయితే ఆ యూట్యూబ్ ఛానళ్ళు మాత్రం వారి పేరు మీదే ఉంటాయని సీఎం జగన్, సలహాదారుల ఆదేశాలతో సాక్షి పత్రికలో కూడా జగన్ చెల్లెలు షర్మిల, సునీతలపై బంధుత్వాలను సైతం హననం చేస్తున్నాడన్నాడు. యథా నాయకుడు తథా అనుచరులు అన్నట్లు చెల్లెళ్ళపై కూడా మానసిక వేధింపులకు దిగుతున్నారని ఆయన అన్నాడు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి బాష అత్యంత అభ్యంతరకరంగా ఉందన్నాడు. ఆయనకి ప్రశాంతిరెడ్డి చెల్లెలు అవుతుందని, ఆమెని వీపిఆర్‌ని నెలక్రితం పిలిచి యాగం చేయించి వారిద్దరిని ఆదిదంపతులని చెప్పిన నువ్వు, ఇంతలోనే ప్రశాంతిరెడ్డి నీపై పోటీ చేస్తే ఎక్కడ ఓడిపోతాననే భయంతో నీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సమంజసం కాదన్నాడు. వీపిఆర్ ఉన్నత చదువులు చదివి, కాంట్రాక్ట్ పనులు చేసి వ్యాపారవేత్తగా ఎదిగాడన్నాడు. ఆయన రాజకీయాల్లోకి రాకమునుపే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని చెప్పాడు. ప్రసన్న నువ్వు ఎన్నిసార్లు పార్టీలు మారావని, నువ్వు వెన్నుపోటు అనడం హాస్యాస్పదంగా ఉందని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. సీఎం జగన్‌ని ఆదర్శంగా తీసుకుని ప్రశాంతిరెడ్డిపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఇప్పటి వరకు పద్ధతిగా సమాధానం చెపుతున్నానని, ఇకపై అలా ఉండదని, నీ బాషలోనే తిరిగి సమాధానం చెపుతానని ఆయన హెచ్చరించాడు. విజయసాయిరెడ్డి నువ్వు ఈ ఎన్నికల్లో గెలుస్తాను అనే నమ్మకం ఉంటే, నీకు దమ్ముంటే రాజ్యసభకి రాజీనామా చేసి రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలన్నాడు. జగన్‌కి వీపిఆర్‌కి మధ్య కాకుండా చేసిలా కుట్రలు చేసింది కొంతమంది కొటారీ నేతలే కదాన్నాడు. మైనార్టీకి సీటు ఇచ్చారని వీపిఆర్ వెళ్ళిపోయాడని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నాడు. ఈ జిల్లాని చిన్నాభిన్నం చేసి వేమిరెడ్డిపై వేయాలని ఆ కొటారీలు ప్రయత్నం చేసిందని, అందుకే ఆయన వైసీపీని వీడాడన్నాడు.

## ఉత్తమ అవార్డులు పొందిన రోజా రమణి ,ఉషారాణి




**వరికుంటపాడు,మార్చి 24,ప్రభాతవార్త** : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న రోజారమణి ఉత్తమ స్టాఫ్ నర్సుగా ఎంపికై జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు పొందారు.టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమములో అడిషనల్ డిఅండ్‌హెచ్‌వో,జిల్లా టీబీ అధికారి ఖాదర్‌వళి అవార్డును అందజేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంకు సూదూర ప్రాంతం అయిన వరికుంటపాడు మండలంలో పని చేస్తు,ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల ప్రేమ,అనురాగాలతో సేవలందిస్తుందనీ సహాచర సిబ్బంది ప్రశంసిస్తున్నారు.అలాగే పెద్దిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో ఎఎన్‌యం గా పని చేస్తున్న ఇట్టా ఉషారాణి కి సైతం ఉత్తమ ఎన్‌యం గా అవార్డును జిల్లా అధికారుల అందజేశారు.ఈమె పెద్దిరెడ్డిపల్లి సచివాలయంలో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని,ఆమెకు అవార్డు రావడం అభినందనీయమనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇలా వరికుంటపాడు మండలం నుండి ఇద్దరూ వైద్య సిబ్బంది అవార్డులు పొందడం ఆనందదాయకం .

## కుల్లూరులో ఉచిత వైద్యశిబిరం



**కలువాయి మార్చి 24 ప్రభాతవార్త** : మండలంలోని కుల్లూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ప్రముఖ న్యూరాలజిస్టు బిందుమీనన్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా గ్రామంలోని నరాల వ్యాధులు ఉన్న వారిని డాక్టర్ బిందు మీనన్ పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం,మాదాసు నళినమ్మ, దంపతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉదయగిరిలో మట్టల ఆదివారం



**ఉదయగిరి,మార్చి24,ప్రభాతవార్త** : మండలకేంద్రమైన ఉదయగిరిలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఎంతో భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.గుడ్ ఫ్రైడేకిముందు వచ్చే ఆదివారం క్రైస్తవులకు ప్రత్యేకమైనదని స్థానిక సంఘ కాపరి రెవరెండ్ పరిమి సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి క్రిస్టియన్ పాలెం నుండి పంచాయతీ బస్టాండ్ మీదుగా ఏబీఎం కాంపౌండ్‌లో బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి వరకు సంఘ పెద్దలు,కాపరి,సండే స్కూల్‌పిల్లలు,స్త్రీలు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.దీనినే గుడ్‌ఫ్రైడే అంటారు.దానికి ముందుగా ఏసుప్రభువుల వారు ఎరుషలేము లోనికి ప్రవేశించిన దినాన్ని మట్టల ఆదివారంగా ఆచరిస్తారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ పరిమి సుధీర్‌కుమార్,సంఘ పెద్దలు ప్రసాదరావు,జాషువా,జెషి బ్లెస్సింగ్ టౌన్,కెరాబర్ట్ ప్రభాకర్,ఏసుదాసు,సండే స్కూల్ పిల్లలు,స్త్రీలు పాల్గొన్నారు.

## నారాయణ హయాంలోనే రోడ్లు



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** : నేడు మా ప్రాంతంలో రోడ్లు ఉన్నాయంటే అవి నారాయణ వేసిన రోడ్లేనని స్థానికులు గుర్తుచేయడం ఎంతో సంతోషకంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. ఆదివారం నగరంలోని 16వ డివిజన్లో పలు ప్రాంతాల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ చేసిన ప్రతీ అభివృద్ధిని ప్రజలెవరూ మరచిపోలేదన్నారు. అయితే ఇంత కన్నా అభివృద్ధి జరుగుతుందని, ప్రజలు పొరపాటున గతంలో వైసీపీకి ఓటు వేశామంటున్నారన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకుండా నారాయణని గెలిపించుకుంటామని ప్రజలు చెపుతున్నారన్నారు. వేరే పార్టీ గెలిస్తే నగరం ఇంకా సర్వనాశనం అయిపోతుందని అంటున్నారన్నారని ఆమె తెలిపారు. నారాయణ వస్తే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, పేదలకి ఇళ్ళులాంటి సమస్యలన్నీ పూర్తి అవుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జన సైనికులు



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** : రూరల్ నియోజక వర్గానికి చెందిన వందలాది మంది జన సైనికులు, మహి ళలు, యువకులు జనసేన పార్టీ జిల్లా కార్య దర్శి గునుకుల కిషోర్, మందా వంశీ ఆధ్వర్యంలో, ఆదివారం నగరం లో ని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, ఎమ్మె ల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డిని గజమా లతో సన్మానించి, సం పూర్ణ మద్ధతు ప్రకటిం చారు. రాబోయే ఎన్ని కల్లో శ్రీధర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు.

## డ్రగ్స్‌తో యువత భవిష్యత్తుని చిదిమేస్తున్న జగన్



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** : జగన్ చేస్తున్న గంజాయి వ్యాపారంతో యువత భవిష్యత్తు చితికిపోతోందని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మామిడాల మధు తెలిపాడు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాల యంలో మధు విలేఖరుల సమావేశం నిర్వ హించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చేవన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఒకటో స్థానంలో ఉన్న ఏపీని, గంజాయిలో నంబర్‌వన్ స్థానంలో జగన్ మార్చేశాడన్నాడు. విశాఖని స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పి, డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చాడని ఆరోపించాడు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాఉల ఉన్నాయని, పట్టుకున్న కంటైనర్‌లో మార్ఫింగ్, కొకైన్, హెరాయిన్ లాంటి భయంకరమైన మత్తు పదార్థాలు ఉన్నాయని, సీబిఐ తన నివేదికలో పేర్కొందన్నాడు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయని ఆయన విమర్శించాడు. డ్రగ్స్ విదుదల అయిన రోజున విజయసాయిరెడ్డి బ్రెజిల్ అధ్యక్షుడి ఎన్నిక రోజున విజయసాయిరెడ్డి ట్వీట్ చేయడం చూస్తూంటే డ్రగ్స్ దిగుమతుల్లో వైసీపీ నేతల హస్తం ఉందని అర్థం చేసుకోవచ్చన్నాడు. బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటైనర్‌తో బట్టబయలు అయిందన్నాడు. ఈ సమావేశంలో కప్పిర రేవతి, కొండా ప్రవీణ్, వేణు, గోవర్ధన్, హరిప్రసాద్, రాధిక, సర్దార్, మణి, పుల్లయ్య, వినీత్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## దోమలకు శాశ్వతంగా స్వస్తి పరిష్కారం

**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం:** దోమల బారి నుంచి నగర ప్రజలకు శాశ్వత పరిష్కారం కోసం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ని పూర్తి చేసి, దోమల బారిన నుంచి శాశ్వతంగా నగర ప్రజలను కాపాడుతానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. ఆదివారం నగరంలోని 9, 10 డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పలు ప్రాంతాల్లో నారాయణ పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ వల్లే దోమలు అధికంగా ఉన్నాయన్నాడు. అండర్‌గ్రౌండ్ సిస్టమ్‌ని ఎక్కడైనా ఎన్ని ప్రాజెక్టులను మున్సిపాలిటీకి ఇస్తారని, అందుకే రోజు ఈ ప్రాజెక్టులను మున్సిపాలిటీ మీద పెట్టి తీసుకున్నామన్నారు. 2014 నుంచి 2019వరకు ఎన్నో కంపెలతో ఒప్పందాలు కుదుర్చుకుని నగరంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నాడు. ఆ రెండు ప్రాజెక్టులు నా కోసమే ఆగిపోయినట్లున్నాయన్నాడు. రాష్ట్రంలో పరిశ్రమలు లేకపోవడంతో యువత నిరుద్యోగాలుగా మిగిలిపోయారన్నాడు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్ అని అన్నాడు. విజయసాయిరెడ్డి చెప్పే మాటలన్నీ అబద్ధాలేనని, నగరాభివృద్ధికి నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన అభ్యర్థించాడు.

## తెలుగుదేశం పార్టీకి ఘరో పరాజయం తప్పదు-విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్,మార్చి 24,ప్రభాతవార్త:** రాబోయే సర్వత్ర ఎన్నికల్లో టిడిపికి ఘోర పరాజయం తప్పదని నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి అన్నారు.పార్లమెంట్ నెల్లూరు సిటీ తో పాటు ఏడు అసెంబ్లీ స్థానాల కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు,నెల్లూరు రామ్మూర్తి నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు వైయస్సార్సీపి పార్టీలో చేరారు.జనసేన పార్టీ నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి జీవన్ కుమార్ నేతృత్వంలో ఈరోజు 100 మంది ఆ పార్టీ కార్యకర్తలకు పార్టీ కండువాలు వేసి నెల్లూరు వైయస్సార్సీపి ఎంపి విజయసాయిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించాను.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపిలోకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తెలుగుదేశం పార్టీకి కంటగింపుగా ఉంది.టిడిపికి వచ్చే ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదు.నెల్లూరు పార్లమెంటుతో పాటు దాని పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను వైయస్సార్సీపి కైవసం చేసుకుంటుందన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండు సమపాళ్లల్లో అందస్తూ ప్రజా సేవే పరమావిదిగా పనిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకుంటామన్నారు.

## గురుకులాల్లో ప్రవేశ దరఖాస్తుకు గడువు ఈనెల 31వరకు



**నెల్లూరు టౌన్, మార్చి 24, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని బాల బాలికల గురుకులాల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోగా హెచ్‌టీటీపీ://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థచే నిర్వహించబడుతున్న నెల్లూరు ఆటో నగర్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా గురుకుల పాఠశాల కన్వీనర్ జి.మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఆటోనగర్ బాలుర మైనార్టీ గురుకుల పాఠశాల కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలోని గండిపాలెం, నెల్లూరు మైనార్టీ బాలుర ఆత్మకూరు, తుమ్మలపెంట బాలికల, గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు గురుకులాల్లో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేసినందుకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. నెల్లూరులోని బాలుర గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా అడ్మిషన్ చేసుకోవడం జరుగుతుందని ఆయన ఆయన పేర్కొన్నారు. అలాగే ఏపీ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం గురుకులంలో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏప్రిల్ నెల 25వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఆయా గురుకుల పాఠశాలలో నేరుగా వెళ్లి తెలుసుకోవచ్చని లేదా 8712625045 మొబైల్ నెంబర్‌కు ఫక్షన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన కోరారు.

## దళితులను దేవాలయంలోకి రావద్దు అనడం దుర్మార్గపు చర్య - మిరియం శ్రీనివాసులు



**ఉలవపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెంలో నూతనంగా ప్రారంభోత్సవం కాబోతున్న దేవాలయంలోకి దళితులను రావద్దని దండోరా వేయించడం దుర్మార్గపు చర్య అని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారథి మిరియం శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గ్రామ పెత్తందారులు తమ ఆలోచన మార్చుకొని దేవాలయంలోకి అన్ని కులాల వాఇకి ప్రవేశించే అవకాశం కల్పించాలని లేనియెడల దళితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిన దళితులు దేవాలయంలోకి ప్రవేశం లేదని అని చెప్పే పెత్తం దారులకు తగదు అని అన్నారు. ఓట్లు కోసం దళిత కాలనీల చుట్టూ తిరిగే పెత్తం దారులకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని శ్రీనివాసులు తెలిపారు. ప్రశాంతంగా ఉన్నటువంటి గ్రామాలలో కుల వివక్షత చూపిస్తూ దళితులు దేవాలయాల్లోకి రావద్దు అంటూ దండోరా వేయించడం పెత్తందారుల దురంకారానికి నిదర్శమని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం



**ఉలవపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో క్రైస్తవులు మట్టల ఆదివారాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి వేలాది మంది భక్తులు తరలిరావడంతో పరిశుద్ధ దేవాలయాలు కిటకిటలాడాయి. యేసు శిలువతో పాటు భక్తులు మట్టలతో భక్తి గీతాలు ఆలపిస్తూ దేవాలయాలు చుట్టూ ఊరేగించారు. ఈ నేపథ్యంలో మట్టల ఆదివారాన్ని మండల కేంద్రమైన ఉలవపాడులోని రిజర్వు కాలనీలోని జియోన్ బాప్టిస్టు చర్చిలో రెవరెండ్ జలదంకి జోసెఫ్ కుమార్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని సండే స్కూల్ చిన్నారులు మరియు సంఘ యువతి యవకులతో ఆలయ సమీపంలో నుండి గ్రామ వీధుల్లో చిన్నారులు పూలతో అలంకరించిన ఈత మట్టలతో దావీదు తనయ ఏసన్న అంటూ ఈ మట్టల ఆదివారం యొక్క విశిష్టత గురించి ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ యేసు ప్రభువు జెరూసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినప్పుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకొని వస్తూ పెద్ద ఎత్తున వివిధ రకాల మట్టలతో చెట్ల కొమ్మలతో ఘన స్వాగతం పలికారు. కాబట్టి క్రైస్తవులు మట్టల పండగగా ఆచరిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం సంఘ సభ్యులకు చిన్నారులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

## ఎన్ఎన్ కాలనీలో ఘనంగ మట్టల ఆదివారం పండుగ



**జలదంకి, మార్చ్24, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతీ పరిధిలోని నెహ్రూనగర్ గిరిజన కాలనీలో మట్టల ఆదివారం పండుగను ఆదివారం ఘనంగ జరుపుకున్నారు. ఏసుక్రీస్తు ప్రార్ధనామందిరం పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు వేకువజామునుంచే ప్రార్ధనలుచేశారు. అనంతరం ఈత మట్టలను పట్టుకొని కాలనీ వీధులలో తిరుగుతు క్రీస్తు ప్రత్యేక గీతాలు, సందేశాలను వినిపించారు. ఈస్టర్‌కు ముందుగవచ్చే ఆదివారాన్ని క్రైస్తవులు మట్టల ఆదివారంగ జరుపుకుంటారు. ఈసందర్భంగ ప్రభువు యొక్క సందేశాలను పాస్టర్ రమేష్ వినిపించారు ప్రతి ఏడాది ఈవేడుకను కాలనీలో జరుపుకోవడం ఆనవాయితి. ఈక్రమంలోనే పాస్టర్‌లు సమ్యూలు, నానిలు తమదైన శైలిలో సంఘకాపరులనుఉత్తేజపరుస్తు కలియతిరిగారు. ఏర్పాటుచేసిన డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

## వ్యక్తిగత విమర్శలు ఎమ్మెల్యే మానుకోవాలి



ఫోటోవివరం 24కవిఆర్ 1 : సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నేతలు కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త : ఎన్నికలు వస్తున్నాయని, గెలుస్తామా లేదా అనే నిరాశలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వేమిరెడ్డి దంపతులపై వ్యక్తిగత దూషణలు చేయడం మానుకోకపోతే ప్రజలే అయనకు బుద్ధి చెపాపరని కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలంటే కోవూరు ఎమ్మెల్యేకు ఏ మాత్రం గిట్టదని, ప్రస్తుతం ఆయన మాట్లాడిన తీరు చూస్తే పూర్తిగా అర్థమవుతుందన్నారు. ఇదే వేమిరెడ్డి దంపతులను కోటలోని దేవాలయానికి పిలిపించి ఆది దంపతులు, సాక్షాత్తు పార్వతి పరమేశ్వరులు అని చెప్పిన కోవూరు ఎమ్మెల్యే ప్రస్తుతం వారు పార్టీ మారారని వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజలు ఎవరూ హర్షించరన్నారు. రాజుపాలెంలో జరిగిన యాగానికి సైతం వేమిరెడ్డి దంపతులను పిలిచి వారిని పొగడలేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. కోవూరు టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆ పార్టీ నాయకత్వం ప్రకటించినప్పటి నుంచే కోవూరు ఎమ్మెల్యేలో నిరాశ , నిస్పృహలు అలముకున్నాయన్నారు. ఏమైనా ఉంటే రాజకీయ విమర్శలు చేయాలే తప్ప ఇటువంటి వ్యక్తిగత దూషణకు దిగడం నల్లపరెడ్డి కుటుంబానికి తగదన్నారు. జిల్లాలోనే ఆ కుటుంబానికి ఒక మంచి పేరు ఉందని, దానిని చెడగొట్టేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ నెల 25 వేది సోమవారం కోవూరులో జరగబోయే టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేలా జనసైనికులకు ఈ సందర్భంగా పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసి అధికార పార్టీకి ఒక హెచ్చరికగా పంపాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, మండల పార్టీ అధ్యక్షులు అల్తాఫ్, బాబు, ఐటీ నాయకులు శివకృష్ణ, సుమన్, తదితరులు ఉన్నారు.

## టీడీపీలో చేరిన చంద్ర



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల సమక్షంలో, ఇందుకూరుపేట మండలం, మాజీ ఎంపీపీ పార్వతి భర్త చంద్ర, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రకి టీడీపీ పార్టీ కండువాని కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు.

## దుర్మార్గపు పాలనను తరిమి కొడదాం ! అరాచక పాలనకు చరమగీతం పాడుదాం !!



**కావలి మార్చి 24 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుర్మార్గపు పాలనను తరిమికొట్టి, అరాచక పాలనకు చరమగీతం పాడుదామని కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణ 34వ వార్డులో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ అధ్యక్షతన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం పలువురు నేతలు టిడిపిలో చేరారు. కావలి కళుగోళ్ల శాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాణాసంచా శబ్దాలతో పూలవర్షం మధ్య కావ్య కృష్ణారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. కావలి పట్టణ 34వ వార్డుకు చెందిన కాపునేత, వైసిపి నాయకుడు ఊసా వెంకటరావు, 28, 30 వార్డులకు చెందిన యన్‌యమ్‌కె నాయుడులు స్వంత గూటికి చేరుకున్నారు. 35వ వార్డుకు చెందిన పలువురు ముస్లింలు మాజీ కౌన్సిలర్ కొమరా రమణయ్య ఆధ్వర్యంలో చిట్టిపల్లి మనోహర్, కుంచాల ప్రేమ్‌కుమార్, షేక్ నాగూర్‌వలి నాయకత్వంలో వైసిపిని వీడి పలువురు టిడిపిలో చేరారు. వారందరికి కావ్య కృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడులు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. కావలి అరాచక పాలన నడుస్తుందన్నారు. అక్రమాలకు, దోపిడీలకు నిలయంగా మారిందన్నారు. వైసిపి పాలనలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కావలిలో మరేమీ లేదన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఒక అపరిచితుడన్నారు. కావలిలో ఆయన రౌడీనో, నేను రౌడీనో ప్రజలే రానున్న ఎన్నికల్లో చెబుతారన్నారు. ఎటువంటి మచ్చ, ఎటువంటి కేసులు లేని వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మీద ఎన్నికేసులు ఉన్నాయో ప్రజలందరికి తెలుసునన్నారు. ప్రతి ఒక్కరూ ఒక సైనికుల వలె పనిచేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.-ప్రతాప్‌రెడ్డికి కావలి ప్రజలు బుద్ధి చెబుతారు... మలిశెట్టి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కాపునేత మలిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావ్య కృష్ణారెడ్డి రౌడీ అని రకరకాల దుర్మార్గపు భాషలతో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆయన పెటియం బ్యాచ్‌తో పెట్టిస్తున్నారన్నారు. కావలిలో ప్రతాప్‌రెడ్డి రౌడీనా, కావ్య కృష్ణారెడ్డి రౌడీనా ఒక్కసారి ఆలోచించాలన్నారు. కావలి పట్టణ నడిబొడ్డున అమృత పథకం పైలాన్‌ను ధ్వంసం చేసింది ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డేనన్నారు. ముసునూరులో యన్‌టిఆర్ విగ్రహాన్ని కూలదోసింది ఈ ఎమ్మెల్యేనన్నారు. ఎంతో మందిపై దాడులుచేసి తప్పుడు కేసులు బనాయించి, యస్‌సి యస్‌టి కేసులు పెట్టించిన ఘనత కూడా ఈ ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. వీటిని బట్టి చూస్తే ఎవరు రౌడీనో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రతాప్‌రెడ్డి పాలనలో ఇబ్బందులు పడ్డ ప్రతి ఒక్కరూ కక్ష తీర్చుకునే రోజు వస్తుందన్న విషయం గుర్తుపెట్టుకోవాలని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, రహీమ్, మాజీ ఆప్‌కాబ్ ఛైర్మన్ కొండూరు పాలిశెట్టి, ఏగూరి చంద్రశేఖర్, వైశ్యనేత తిరువీధి ప్రసాద్, శానం హరి, దేవరకొండ శ్రీనివాసరావు, కావేటి చినకోటయ్య, శివకుమార్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## 2వ వార్డు నుండి పలువురు మహిళలు టిడిపిలో చేరిక



**కావలి మార్చి 24 ప్రభాతవార్త :** కావలి పట్టణం 2వ వార్డు ఇస్లాం పేటకు చెందిన పలువురు టిడిపి పార్టీలో చేరారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి టిడిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య సమక్షంలో మహిళలు టిడిపిలో చేరారు. మోదుగ లక్ష్మి, మోదుగ చంద్రశేఖర్, మోదుగ రాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో పలువురు మహిళలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి కావలి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మహిళలకు ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలన్నారు.

## క్షయవ్యాధి నివారణపైన అవగాహన ర్యాలీ




**చేజర్ల మార్చి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్లలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో వైద్యాధికారి మొహతాబ్ ఆద్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం వైద్యసిబ్బందితో క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న వ్యాధులలో క్షయవాధి ఒకటి అని తెలిపారు. క్షయవాధి లక్షణాలు, దగ్గు, జ్వరం, వాంతులతో లక్షణాలు ఉన్నప్పుడు వైద్యాధికారులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాధి సోకిన తరువాత సరియైన చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధి నివారణ చేయవచ్చునని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది సిహెచ్ఒ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి గొప్ప దార్శనికుడు



**కావలి మార్చి 24 ప్రభాతవార్త :** కావలి విశ్వోదయ విద్యాసంస్థల బాధ్యులు, దివంగత నేత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఓ గొప్ప దార్శనికుడని కావలి పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ కృష్ణమూర్తి దంపతులు కొనియాడారు. ఆదివారం కావలి వెంగళరావు నగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో 70 మంది నిరుపేద వృద్ధులకు 70వేల రూపాయల విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారి చేతుల మీదుగా నిరుపేత వృద్ధులకు అందచేశారు. అనంతరం మాట్లాడారు. విద్యావేత్తగా డిఆర్ ఎంతో పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఆయన ఆశయాల బాటలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా డిఆర్ కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్ కుమార్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవన్నారు. వృద్ధులను బాగా చూసుకునేవారన్నారు. నేడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. అందుచేత పేద వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డికి మద్దతు తెలిపిన ముస్లిం మైనార్టీలు



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ మైనార్టీ నాయకుడు షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేట నుంచి సుమారు 200వందల మంది ముస్లిం మైనార్టీలు, నాయకులు, కార్యకర్తలు కోవూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మర్యాదపూర్వకంగా, ఆదివారం నగరంలోని మాగుంట లే అవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో కలిసి, ఆమెకి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలను అందచేశారు. అనంతరం ఆమె గెలవాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కోవూరు నియోజకవర్గం నుంచి తొలి మహిళ తిరుగులేని మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించేందుకు తామంతా కృషి చేస్తామన్నారు.

## రైతులు నడ్డి విరిచిన సోమిరెడ్డి



**వెంకటాచలం మార్చి 24 ప్రభాతవార్త :** గతంలో వ్యవసాయశాఖ మంత్రిగా పని చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైస్, మిల్లర్లు, దళారిలతో కుమ్మకై రైతులు పడించిన దాన్యంలో గిట్టు దర కల్పించడంతో తీవ్ర అన్యాయం చేసి రైతులను నడ్డి విరిచారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. వెంకటాచలం లో ఆదివారం నిర్వహించిన సభలో కాకాణి మాట్లడుతూ రాష్ట్రంలో ఎన్నికల హమీలను వంద శాతం అమలు చేయడం జరిగిందన్నారు. మట్టి రోడ్డు లేకుండా పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు ప్రతి యింటికి కుళాయి మంజూరు చేశామన్నారు. గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. వెంకటాచలంలో ఎన్నో ఏళ్లుగా ఇళ్ల నిర్మించుకోని ఉన్న లబ్దిదారునికి 600 మందికి ఇళ్ల పట్టాలు పంపిణి చేశామన్నారు. సీతమ్మ చలింద్ర భూములకు సంబదించి ఇప్పటికే సాగుచేసు కుంటున్న రైతులకు అనుభవం క్రింద నమోదు చేయటం జరిగిందని ప్రభుత్వ అదికారంలోకి రాగనే సీతమ్మ చలింవేద్ర భూములకు పట్టాలు పంపిణి చేస్తామన్నారు. టిడిపి, జనసేన, బిజేపి, మూడు పార్టీలు ఏకమైన జగన్‌మోహ న్‌రెడ్డిని ఏమి చేయలేన్నారు. ఇప్పటికే సర్వేపల్లి నియోజక వర్గంలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. వెంకటాచలంలో గ్రామంలో అన్ని వీదులు తిరిగి వైసిపి ప్రభుత్వ కాలంలో చేపట్టి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నకల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు, జిల్లా వైసిపి ఉపాధ్యాక్షులు మందల వెంకటశేషయ్య ఆద్వర్యంలో ఘనంగా క్రేన్‌లో గజమాల వేసి మేళా తళాలు నడుమ కార్యక్రము నిర్వహించారు. ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్ నాయడు, వేమారెడ్డి రఘనందన్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పోట్లూరి మణి, తదితరులు పాల్గోన్నారు.

## చేనేత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడైన సుబ్బారావు కుటుంబం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు కేవీ శేషయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సుబ్బారావుకు ఉన్న భూమిని మరొకరి పేరు రాజకీయ ఒత్తిడి కారణంగా మార్చి అన్యాయం చేసి నెలల తరబడి అనేక పర్యాయాలు వారు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. తీవ్రమైన ఆవేదనతో కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడం యావత్తు చేనేత సమాజం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఈ చర్యను తమ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నాందన్నారు. ఇంతటి విపత్తుకు కారణమైన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. మరో పర్యాయం నిరుపేద కుటుంబాల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా నిబంధనలు కఠినతరం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు కె. వెంకటరమణయ్య, కోవూరు సంఘం నాయకులు పి. మధుసూదన్‌రావు, బి. మల్లికార్జున, ఎన్. శ్రీనివాసులు, సీహెచ్ కృష్ణ, డి. ప్రభాకర్‌రావు, కె. రమేష్‌బాబులు ఉన్నారు.

## డాక్టర్ ఎన్. ప్రభాకర్‌కు డిగ్రీ కళాశాల అశ్రు నివాళి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఎన్. ప్రభాకర్ ఆకస్మిక మరణం కళాశాలకు తీరని లోటేనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన తెలిపారు. ఈ మేరకు ఆదివారం కళాశాలలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే గ్రంథాలయా నికి రూపురేఖలు మార్చి విద్యార్థులకు కావాల్సిన పఠనా వసతులను కల్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టార న్నారు. అటువంటి వ్యక్తి అనారోగ్య కారణంగా మృతిచెందడం తమ కళాశాలకు తీరని లోటేనన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ మంచి మనిషిగా, మిత్రునిగా ప్రభాకర్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని విధి నిర్వహణలో ఆయనకు ఆయనే సాటి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పెద్ద దిక్కుగా భావించే ప్రభాకర్ లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. కిరణ్ కుమార్, డాక్టర్ ఈ, శేషారెడ్డి, డాక్టర్ మహేష్, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ వెంకట్రావు, వి. మస్తానయ్యలు ఆ మహనీయుని చిత్రపటానికి నివాళులర్పించారు.

## ప్రసన్న నోరు అదుపులో పెట్టుకో



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త -వైద్యం :** వీపిఆర్ సతీమణి ప్రశాంతి రెడ్డిని నోటికొచ్చినట్లు మాట్లాడడం సరి కాదని, మాట్లాడమే ముందు నోరు అదు పులో పెట్టుకుని మాట్లాడాలని డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని హెచ్చరించాడు. శనివారం నగరంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో ఉన్న రూప్ కుమార్ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా రూప్ మాట్లాడుతూ ఈ జిల్లా రాజకీయాలకు ఒక ప్రత్యేకత ఉందన్నాడు. ఈ జిల్లా నుంచి ఎంతోమంది నేతలు గవర్నర్ వరకు పదవులను అలకరించిన చరిత్ర ఉందని ఆయన తెలిపాడు. ప్రసన్నకుమార్‌రెడ్డి నిన్న మొన్నటిదాకా వీపిఆర్ ఇంటి దగ్గరకు వచ్చి వాళ్ళ కాళ్ళ దగ్గర తిరిగిన విషయాన్ని మరిచిపోయావాని ఆయన ధ్వజమెత్తాడు. మీకుల దైవం కోటమ్మ గుడిలో నాకు అన్నదమ్ములు లేరని పిండ ప్రధానం చేసిన నీచ చరిత్రన్నాడు. ఇకపై ప్రశాంతిరెడ్డి గురించి మాట్లాడితే మేము కూడా కొండపల్లి గురవయ్య దగ్గర నుంచి మాట్లాడడం మొదలు పెడితామని ప్రసన్న అప్పుడు నువ్వు తట్టుకోలేవన్నాడు. ఇంగిత జ్ఞానం మరచి మాట్లాడుతున్న ప్రసన్నకి మేమంటే ఏమిటో కూడా తెలుసని, విమర్శలు చేయడం మొదలు పెడితే నీకన్నా ఎక్కువ చేస్తామని ఆయన అన్నాడు. విజయసాయిరెడ్డి ఇది విశాఖపట్నం కాదని, నెల్లూరని మా ప్రాంతంలో నిన్న ఒక పెద్దాయన పర్యటించాడని, కనీసం ఆయన పర్యటించిన ప్రాంతంలో కార్పొరేటర్ పేరు కూడా ఆయనకి తెలియదన్నాడు. విజయసాయిరెడ్డి పర్యటనలో ఆయన మనుషులే సుమారు 100మంది ఉంటారని వారితో సమావేశాలు పెట్టుకుని వెళ్ళిపోతాడని, స్థానికులు ఉంటే వారు ఆ వార్డు కార్పొరేటర్ ఎవరో చెపుతారని నిజాన్ని బయటపెట్టాడు. నువ్వు విశాఖలో 180 కోట్లతో ఇళ్ళు నిర్మిస్తున్నావని నిన్ను జగన్ ఇక్కడికి తరిమేశాడన్నాడు. నీ అల్లుడు అరబిందో కంపెనీల పేరుతో విశాఖ నుంచి పోర్టు నుంచి ఏమి చేస్తున్నాడో తెలియదాన్నాడు. రాష్ట్రంలో వైసీపీ రాదని, బీజేపీకి నీ అల్లుడు శరత్‌చంద్రారెడ్డి చేత రూ.30కోట్లు ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశాడు. విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా అభ్యర్థిగా ప్రకటించగానే ఈ జిల్లా ప్రజలు తమ స్థలాలకు కంచెలు వేసుకుంటున్నారన్నాడు. వేమిరెడ్డి సొంతంగా కష్టపడి సంపాదించిన డబ్బుతో అనేక సేవా, ధార్మిక కార్యక్రమాలని చేపడుతున్నాడన్నాడు. మరోసారి వీపిఆర్‌ల గురించి మాట్లాడితే తట్టుకోలేరంటూ రూపు హెచ్చరించాడు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన బ్రాహ్మణ కాక పంచాయతీకి చెందిన నేతలు



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో ఆదివారం బ్రాహ్మణకాక పంచాయతీ 9వ మైలు, అంబేద్కర్‌కాలనీ, జువ్విచెట్టుపాళెం, బ్రాహ్మణకాక అగ్రహారం, బ్రాహ్మణకాక నుంచి సుమారు 150 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ వేమిరెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి ప్రతిరోజు చేరికలు ఉంటాయని వంటేరు స్పష్టం చేశాడు. రానున్న ఎన్నికల్లో వీపిఆర్‌ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నాడు.

## వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి వారి గరుడసేవ ఉత్సవం



**బుచ్చి మార్చి 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పంచేడు గ్రామంలో రాత్రి శ్రీ రుక్మిణ సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి గరుడసేవ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారు గరుడవాహనంపైన భక్తులకు దర్శన మిచ్చారు. గజమాలలతో స్వామి వారిని అలంకిరి ంచారు. ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా శ్రీ సూరా సురేంద్రరెడ్డి హైదరాబాద్ వారు వ్యవహారించారు. ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి కార య్క్రమాలను పర్యవేక్షించారు.

## వైభవంగా కనకదుర్గాదేవి ఉత్సవాలు



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరులోని వడ్డిపాలెంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భారీస్థాయిలో వడ్డిపాలెం గ్రామస్తులు ఊరేగింపు కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా అత్యంత వైభవంగా కనకదుర్గాదేవికి పూలాలంకరణ చేసి గ్రామ పురవీధుల్లో భారీ స్థాయిలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్థానిక నాగలపుట్ట వద్ద ఆ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వడ్డెర కుటుంబ సభ్యులందరూ పొంగళ్లు పెట్టుకుని పెద్ద ఎత్తున నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వడ్డెర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కోవూరులో తహసీల్దార్ తనిఖీలు ముమ్మరం



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కోవూరు మండలంలోని పెట్రోల్ బంక్‌లు, మద్యం షాపులు కుదువ వ్యాపారుల దుకాణాలను కోవూరు ఏఈఆర్‌వో, తహసీల్దార్ విజయశ్రీ ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం దుకాణాల్లో కూడా పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పెట్రోల్ బంక్‌లో జరుగుతున్న అమ్మకాలు, తదితర అంశాలపై నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపాల్లో కూడా రాజకీయ సమావేశాలు ఏర్పాటు చేయడానికి తప్పనిసరిగా అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఆమె వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు శ్రీనివాసులురెడ్డి, జ్యోతి, తదితరులు ఉన్నారు. - కుదువ వ్యాపారులతో ప్రత్యేక సమావేశం కోవూరు మండలంలో ఉన్న అన్ని కుదువ వ్యాపారులతో ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని సంబంధిత దుకాణాల యాజమానులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కోవూరు ఏఈఆర్‌వో, తహసీల్దార్ విజయశ్రీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారితో పలు విషయాలపై సమీక్షించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఏమైనా భారీ మొత్తంలో లావాదేవీలు జరిపితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కుదువ వ్యాపారులకు సూచనలిచ్చారు.

## 28,30 వార్డుల్లో టిడిపికి భారీ మెజార్టీ తెస్తా



**కావలి మార్చి 24 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని 28, 30 వార్డుల్లో టిడిపికి భారీ మెజార్టీ తీసుకువస్తానని ప్రముఖ కాపునేత, రియల్టర్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు వాకింగ్ బ్యాచ్‌లోని ప్రముఖ నేత నాగిశెట్టి మాలకొండయ్య నాయుడు తెలిపారు. ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు నాయకత్వంలో టిడిపిలో చేరారు. వైసిపికి గుడ్‌బై చెప్పారు. కావలి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆయనకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యన్‌యమ్‌కె నాయుడు మాట్లాడారు. కావలి పట్టణంలో 28, 30 వార్డుల్లో కావ్య కృష్ణారెడ్డికి మంచి మెజార్టీ తెచ్చి చూపిస్తామన్నారు. ఆయన గెలుపుకు అహర్నిశలు పాటుపడుతామన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. కాపునేత, ప్రముఖ రియల్టర్, అందరితో మంచి సంబంధాలు కలిగిన యన్‌యమ్‌కె నాయుడు టిడిపిలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాలేపాటి సుబ్బానాయుడు, పోతుగంటి అలేఖ్య, పోట్లూరి శ్రీనివాసులు, మన్నవ రవిచంద్ర, యేగూరి చంద్రశేఖర్, జనసేన, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు




**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని ఆ సొసైటీ చైర్మన్, శాసనమండలి సభ్యుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపాడు. తలసేమియా డే కేర్ అభివృద్ధి పనుల కోసం డీపీ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దిలీప్‌జైన్, రాహుల్‌జైన్‌లు వారి తల్లి జ్ఞాపకార్థం రూ. 25లక్షల చెక్కును మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న రెడ్‌క్రాస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో చంద్రశేఖర్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆసుపత్రి, బ్లడ్‌బ్యాంకు, జనరిక్ మందుల షాపు, మానసిక దివ్యాంగుల కేంద్రం, తలసేమియా రోగులకు ఉచిత వైద్య సేవల కేంద్రం లాంటి 13 ప్రాజెక్టులతో అనేక సేవలందిస్తున్నామన్నాడు. దేశంలోనే నెల్లూరు రెడ్‌క్రాస్ సంస్థ మంచి పేరు సంపాదించిందన్నారు. అందులో భాగంగా తలసేమియా డే కేర్ ద్వారా పిల్లలకు ఉచితంగా రక్తమార్పిడి, బోన్‌మారో మార్పిడి లాంటి సేవలందిస్తున్నామన్నాడు. తలసేమియా రోగులకు కొంతమందికి 20రోజులకు ఒకసారి, మరి కొంతమందికి నెలకు ఒక దఫా రక్తం ఎక్కిస్తేనే వారు జీవనం సాగించగలరని ఆయన అన్నాడు. అలాంటి వారికి 20 పడకల నిర్మాణం కోసం జైన్ సోదరులు రూ. 25లక్షలు అందించడం అభినందనీయమన్నాడు. అనంతరం వారిని పర్వతరెడ్డి సన్మానించాడు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ సుధీర్‌నాయుడు, కోశాధికారి సురేష్‌కుమార్‌రెడ్డి, ఏంసీ సభ్యులు రాజేంద్రప్రసాద్, సురేష్, గునుపాటి ప్రసాద్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, ప్రసన్నాంజనేయులు, వాకాటి విజయకుమార్‌రెడ్డి, ఎమ్వీ సుబ్బారెడ్డి, తలసేమియా ప్రాజెక్టు వారు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు ఆఖస్మిక తనీఖి చేసిన తహసిల్దారు



**చేజర్ల మార్చి 24 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును తహసిల్దారు కె.గోపికృష్ణ ఆదివారం ఆఖస్మికంగా తనీఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పెట్రోల్ బంకు ఆఖస్మికంగా తనీఖి చేసి పలు రికార్డులు పరిశీలించారు. అలాగే పెట్రోల్ బంకు స్టాకు వివరాలను తెలుసుకున్నారు. కాగా పెట్రోల్ బంకుల యాజామాన్యం ఎన్నికల నిబంధనలు పాటించపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పపంచ క్షయ నివారణ వేడుకలు




**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్షయ నివారణ వేడుకలను డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ రమేష్‌నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధి గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం క్షేత్రస్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశాలు, ఏఎన్‌ఎంలు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రా అంధకారంలోకి



**నెల్లూరు మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం :** దేశంలోనే ఆంధ్రప్రదేశ్ గతంలో అన్నపూర్ణగా ఉండేదని, నేడు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అంధకార ప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చేసిన దుర్మార్గుడు జగన్ అని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించాడు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించిన నన్ను, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నాడు. దేశానికి తలమానికంగా నిలిచిన రాష్ట్రాన్ని నేడు జగన్ అప్పులు పాలుచేశాడని ఆరోపించాడు. లోటుబడ్జెట్‌తో ఏర్పాటు కాబడిన విభజిత ఏపీని గాడిలో పెట్టడం కోసం చంద్రబాబు కష్టం ఏనలేనిదన్నాడు. ఏపీ ప్రజల ముందు మరో అవకాశం ఉందని, టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి కలయికతో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే, బాబు సీఎం అయిన రాష్ట్ర చరిత్ర మారుస్తాడన్నాడు. నిర్వీర్యం అయిపోయిన కుల కార్పొరేషన్లను దారి మళ్ళించిన నిధులు వల్ల బీసీలు స్థితిగతులు అగమ్యగోచరయ్యాయన్నాడు. దళిత వర్గాలు నమ్మకం కోల్పోయారని, ముస్లిం మైనార్టీలు అందరు కలిసికట్టుగా వైసీపీని తరిమికొట్టాలన్నాడు. యువగళంతో జాతీయ నాయకుడుగా ఉన్న లోకేష్, నేడు రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగాడన్నాడు. ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు నేను సిద్ధంగా ఉన్నానని దినేష్‌రెడ్డి తెలిపాడు.

## ఆదాల వెంట రూరల్ యువత



**నెల్లూరు రూరల్ ,ప్రభాతవార్త,మార్చి 24:** నియోజకవర్గంలోని రూరల్ మండలం కాకుపల్లిలోని 200 మంది టీడీపీ సానుభూతిపరులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వైయస్సార్సీపిలో చేరారు. ఆదివారం యువనాయకులు పంది వెంకటేష్ గౌడ్, మహేంద్ర, నవీన్, మౌపిష్, జాయ్, నాని, పవన్, భాష, సూర్య తదితరులతో పాటు లింగాయపాలెం గ్రామానికి సంబంధించిన టిడిపి సానుభూతిపరులు నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. కాకుపల్లి గ్రామపంచాయతీ నుండి పెద్ద ఎత్తున టిడిపి సానుభూతిపరులు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిని ఆకాంక్షించి వైసీపీలో చేరడం సంతోషంగా ఉందని, వారందరిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేజర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి 26వ డివిజన్ నుంచి 100 మంది యుకవులు చేరిక పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల నియోజకవర్గం లోని 26వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని వంద మంది యువకులు నెల్లూరు రూరల్ నియోజవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆదివారం రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చిన 26వ డివిజన్ యువకులకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 26వ డివిజన్ నుంచి మాజీ కార్పొరేటర్ మళ్లీ బోయిన వెంకటేష్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్లోని డ్రైవర్స్ కాలనీ, విక్రమ్ నగర్, త్యాగరాజ నగర్ నుంచి 100 మంది యువకులు నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ నాయకులు సుంకు సత్యం, షేక్ సందని, కే వై దయ(సింగర్), కందల సురేష్(కార్), సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో డ్రైవర్స్ కాలనీ నుంచి షాహల్, షామీర్ వారి మిత్ర బృందం, విక్రమ్ నగర్ కు చెందిన సోను, అమర్ వారి మిత్ర బృందం వైసీపీలో చేరారు.

## పసుపులేటి గూటికి టిడిపి నేతలు



**కావలి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న పసులేటి చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్‌కు రానురాను అన్ని పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పసుపులేటి గూటికి చేరడం వలన బలం పెరుగుతుంది. ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి పలువురు నేతలు పసుపులేటి సుధాకర్‌ను కలిసి తమ మద్దతు తెలపడం జరిగింది. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత పాటిబండ్ల కృష్ణయ్య మరియు కొంతమంది నేతలు టిడిపికి రాజీనామా చేసి కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయుచున్న పసుపులేటి సుధాకర్‌కు మద్దతు తెలపడంతో ఆయన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి అండగా ఉంటామని తెలియచేశారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో గడిచిన 10 సంవత్సరాలుగా తాము చేస్తున్న అభివృద్ధి, సేవాకార్యక్రమాలను చూసి స్వచ్ఛందంగా నేతలు, ప్రజలు వచ్చి మద్దతుగా నిలుస్తున్నారని తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తాను గెలుపొంది నూట యాభైకోట్ల రూపాయల స్వంత నిధులతో కావలిని అభివృద్ధి చేసుకుందామని తెలియచేశారు. తమపై నమ్మకం పెట్టుకుని వస్తున్న ప్రతి ఒక్కరికి సాదరంగా స్వాగతం పలుకుతున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు, పసులేటి వెంకటేశ్వర్లు, షేక్ బాబు, శ్రీను, దావులూరి శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో సూపర్ సిక్స్‌పై టిడిపినేతల అవగాహన



**సంగం మార్చి 24 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాను సారం పార్టీ కార్యాలయాన్ని నాయకులు కంచర్ల నారాయణనాయుడు ఆద్వర్యంలో ప్రారంబించినట్లు జెండాదిబ్బ టిడిపినాయకులు తెలిపారు. ఈకార్యమ్రానికి మండలనాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి మెట్టు విజయకృష్ణారెడ్డి హాజరైయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతు తెలుగుదేశం- జనసేన-బిజెపి కలుయికతో ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని వారు కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే బాబు అధికారంలోకి రావాలని అన్నారు. ఈ సందర్భంగా బాబు సూపర్‌సిక్స్ గురించి ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు కంచర్ల నారాయణనాయుడు , పర్వతాల వెంకటరత్నం, గువా ్వడి వేణుబాలు, నెల్లూరు పెంచలయ్య, కంచర్ల నరేష్, పివి రత్నం, టి కిషోర్, పఠాన్ పయాజ్, పి నరసింహారావు, కె ఈశ్వరయ్య, జనసేన నాయకులు ఎస్‌కె. షపి, ఎస్‌కె రహమత్, ఆసీప్, రషీద్, ధనుంజయ, హేమకృష్ణా, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## టిడిపి తీర్ధం పుచ్చుకున్న తూర్పు అరవపాళెం నాయకులు



సంగం మార్చి 24 ప్రభాతవార్త : సంగం మండలం జెండాదిబ్బ తూర్పు అరవపాళెం నాయకులు మాజీ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. అత్తిపాటి రామచంద్రయ్య ఆద్వర్యంలో కరకంబాకం ఆది, అత్తిపాటి హజరత్తయ్య, మస్తాన్, తాండ్ర రాధయ్య, అత్తిపాటి పెంచలయ్య, పునాయల్లి, హజరత్తయ్య విరపురెడ్డి బాలాజి, తాండ్రనీవన్ టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. వీరందరని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీనాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, వంగల్లు రఘురామయ్య ఉన్నారు.

## టిడిపి నుండి వైయస్ఆర్‌సిపిలో చేరిన నూర్‌బాషా దూదేకుల సంఘం నాయకులు



**కావలి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త :** రాష్ట్ర నూర్‌బాష దూదేకుల సంఘం అద్యక్షులు షేక్ బాజీ ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కావలి 39, 18వ వార్డులకు చెందిన టిడిపి నాయకులు సమీర్ రఫి, పర్వీన్ షరీఫ్, రఫి, మస్తాన్ బాష తదితరులు టిడిపిని వీడి వైయస్ఆర్‌సిపిలో ఆదివారం చేరడం జరిగింది. వీరందరికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. నూరబాష దూదేకుల సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలియచేశారు. ఈ సందర్భంగా నూర్ బాష దూదేకుల సంఘం రాష్ట్ర అద్యక్షులు షేక్ బాజీ మాట్లాడారు. నూర్‌బాష దూదేకుల ఆత్మగౌరవాన్ని కాపాడిన నాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియచేశారు. నూర్‌బాష దూదేకుల కోసం ప్రత్యేక జిఓ ను తీసుకువచ్చి కృషి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి జిల్లా ప్రధానకార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు, వైయస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, 39, 18 వార్డుల వైసిపి ఇన్‌చార్జిలు వియంయస్ఆర్ మాలి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజవకర్గంలో మహిళా అభ్యరిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఇవ్వడం అభినందనీయం



**బుచ్చి మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో మహిళలకు ఒక గుర్తింపు ఉందని నియోజవకర్గం టిడిపి మహిళా అద్యక్షురాలు జూగుంట స్నేహలతా అన్నారు. ఈ సందర్భంగా జొన్నవాడలో జరిగిన విలేఖర్ల సమాశంలో ఆమె మాట్లాడుతు మహిళలను ఆదరించే పార్టీ తెలుగుదేశం పార్టీ అనేందుకు నిదర్శనం కోవూరు నియోజవకర్గం నుండి తొలి మహిళా అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డికి ఇవ్వడమేనని అన్నారు. చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అనేందుకు ఇది నిదర్శనమని చెప్పారు. కోవూరు నియోజవకర్గంలో సారా ఉద్యమాన్ని నడిపించిన దోబుగుంట రోశమ్మ లాంటి మహిళలు ఉన్న ప్రాంతం అని ఆమె పేర్కొన్నారు. కొంతమంది స్త్రీలను చులకన చేసి మాట్లాడడం సరికాదని ఆమె హితవు పలికారు. మహిళలు గౌరవించ కుండా వ్యక్తి గతంగా వారిని అవమానిస్తు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆమె విమర్శించారు. నియోజకర్గంలోని మహిళలందరు మహిళా శక్తిని చాటుకునే సమయం ఆసన్నమైందని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, సర్పంచ్ పెంచలయ్య మాట్లాడుతు పంచేడు గ్రామంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇష్టానుసారంగా మా అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కనీసం స్త్రీ అన్న గౌరవం కూడా లేకుండా ఇష్టాను సారంగా మాట్లాడడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నించారు. ప్రతి ఒక్కరి ఇండ్లలో అక్కా..., చెల్లి.... అమ్మ వుంటారు వారిని గుర్తు చేసుకోవాలని వారు హితవు పలికారు. కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నిలబడకూడదా అని ఆయన వారు ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి ఏకవచన విమర్శలు, వ్యక్తిగత విమర్శలు చేస్తే దానికి దీటుగా స్పందిస్తామని వారు హెచ్చరించారు.

## ఘనంగా వైసీపీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**ఉదయగిరి, మార్చి24, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని కెనరా బ్యాంకుపై అంతస్తులో వైసీపీ కార్యాలయాన్ని ఆదివారం మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మోడి రామాంజనేయులు, మూల వినయ్‌రెడ్డిలతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ఉదయగిరిలో విజయ సంకల్పయాత్రలో భాగంగా పోస్ట్ ఆఫీస్ వీధిలో ఇంటింటికి తిరిగి ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ శాసనసభ్యులుగా తనకు ఓటు వేయాలని స్థానిక ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన మహిళలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటును రాజగోపాల్‌రెడ్డికి వేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆయనకు మాట ఇచ్చారు. మండలకేంద్రమైన ఉదయగిరిలో వైసీపీ పార్టీ కార్యాలయం 24గంటలు అందుబాటులో ఉంటుందని, వైసీపీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు తమ సమస్యలను వివరించుకోవాటానికి పార్టీ కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులుగాజుల తాజుద్దీన్, వీరారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి తిరుపతయ్య, విశ్రాంత ఉద్యోగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.